నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 24, జూన్ 2025 పేజీలు - 8



## గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు పరిశీలించిన జిల్లా ఎస్పీ

**నల్గొండ జిల్లా బ్యూరో**

పోలీసు గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ పరిశీలించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 52 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.



## అధికారులు విద్యాసంస్థలు, హాస్టలను నిరంతరం సందర్శించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ జిల్లా బ్యూరో**

మండల ప్రత్యేక అధికారులు వారి పరిధిలోని విద్యా సంస్థలు, హాస్టళ్లను నిరంతరం సందర్శించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. పాఠశాలల్లో ఎక్కడ వాన నీరు, మురికి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే జెసిబిని ఏర్పాటు చేసి నీటిని బయటకు పంపే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో మాట్లాడుతూ పరిశుభ్రత లోపం కారణంగా విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకుండా చూడాలని, అందువల్ల మండలాల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు వారి మండలంలోని అన్ని పాఠశాలలను తనిఖీ చేయాలని, ముఖ్యంగా పాఠశాల ఆవరణలో ముళ్ళ పొదలు, చెత్తాచెదారం లేకుండా చూడాలని, విద్యార్థులు విష పురుగులు, క్రిమి కీటకాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉందని, మూసీ పరీవాహక ప్రాంతంలో విష పురుగుల బెడద ఎక్కువగా ఉంటుందని, అందువల్ల అక్కడ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భవనాలు వృధాగా కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లయితే గుర్తించి వాటివల్ల ఎలాంటి ప్రమాదం జరగకుండా కూలగోట్టాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ "స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ- 2025" గోడపత్రికను ఆవిష్కరించారు. స్వచ్ఛ సర్వేక్షన్ పై జిల్లాలోని ప్రజలు అందరికీ అవగాహన కల్పించాలని, స్వచ్ఛత వైపు ప్రతి ఒక్కరూ పయనించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందులో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలతోపాటు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, తదితర అన్ని అంశాల పట్ల అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులన్నింటిని ఎప్పటికప్పుడు మిగతా 3లో

## నేడు జిల్లా వ్యాప్తంగా రైతు సంబరాలు

### డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్



**నల్గొండ జిల్లా బ్యూరో**

టిపిసిసి ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో రైతు సంబరాలు పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. సోమవారం పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయడంతో కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగిందని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్, బిజెపి పార్టీలు జీర్ణించుకోలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం వ్యవసాయ భూములకు మాత్రమే న్యాయం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ మీద అబండాలు వేయడం సరైనది కాదని సూచించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు. ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. బిఆర్ఎస్ 15 ఏళ్ల పాలనలో కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేదని. అదేవిధంగా నిరుపేదలకు ఇల్లు కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, త్వరలో 20 లక్షల ఇళ్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మిగతా 3లో

## ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

### - కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి జిల్లా బ్యూరో**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 99 అర్జీలను, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అర్జీలను స్వీకరించారు. మిగతా 3లో

# బీసీలకు 42% రిజర్వేషన్లు అములు తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లపై చట్టం చేసిన తర్వాతే ఎన్నికల నిర్వహించాలనీ డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లకు చట్టం చేయకుండా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ఊరుకునే సమస్యే లేదు బీసీ రిజర్వేషన్లు అమ్మలకు రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి అధికారం ఉన్నా కూడా సమస్యను కేంద్ర ప్రభుత్వం మీదికి నెట్టడం నీచమైన చర్య అని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నది బీసీలే ఏ రాజకీయ పార్టీ తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న బీసీల మద్దతు పూర్తిస్థాయిలో ఆ పార్టీలకు అవసరమని ఆయన అన్నారు బీసీల రిజర్వేషన్ల పెంపుకు అన్ని పార్టీలు సహకరించాలని ఆయన అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లకు చట్టబద్ధత వచ్చిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆయన హెచ్చరించారు. లేని యెడల బీసీలు పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు రిజర్వేషన్లపై స్పష్టత లేకుండా ఎన్నికలకు పోతే రాష్ట్రవ్యాప్తంగా బీసీల ఉద్యమం తీవ్ర స్థాయిలో ఉంటుందని ఆయన హెచ్చరించారు బీసీలను చిన్న చూపు చూస్తున్న కొన్ని రాజకీయ పార్టీలకు బీసీల సత్తా ఏంటో త్వరలో తెలుస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మురళి యాదవ్, ఈశ్వర చారి, ఉన్న రాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని వారి పై జరిమానాలు : ట్రాఫిక్ సిఐ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సోమవారం యాదగిరి గుట్ట పట్టణంలో యాదగిరి గుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో స్కూల్ బస్సు యొక్క ఫిట్నెస్ గురించి, వాహనాలు నడిపేటువంటి డ్రైవర్ల యొక్క లైసెన్స్, ఆర్.సి, ఇన్సూరెన్స్ అదేవిధంగా వాహన డ్రైవర్లు కచ్చితంగా కాకీ కలర్ షర్టు వేసుకోవాలని తెలుపుతూ పై నిబంధనలను పాటించని వారిపై జరిమానాలు నమోదు చేయడం జరిగింది. పాఠశాల యజమానులు వాహనాలు నడిపేటువంటి డ్రైవర్ల పై ప్రత్యేక నిఘ ఏర్పాటు చేయాలని, పాఠశాలలకు వచ్చే పిల్లలపై డ్రైవర్ల యొక్క దురుసు ప్రవర్తన ఉండకుండా చూడాలని, బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ స్కూల్ సిబ్బందిని నియమించుకొని వారిని ఇంటిదగ్గర క్షేమంగా దించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరి గుట్ట ట్రాఫిక్ సిఐ యలగొండ కృష్ణ, ఎస్ఐలు దేవేందర్, రాజు, కానిస్టేబుళ్లు శ్రీధర్ రెడ్డి, హనుమంతు, కాసిం, నరేష్, బిక్షపతి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



నిడమనూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఊట్కూరు, బొక్కమొంతల పాడు, నారమ్మ గూడెం వేంపాడు తదితర గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా పలు లబ్ధిదారుల గృహ నిర్మాణానికి స్థానిక నాయకులు భూమి పూజ చేశారు. నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి యడవల్లి వల్లభ్ రెడ్డిలు స్థానిక నాయకులతో కలిసి గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వల్లబ్ రెడ్డి మాట్లా ఓడుతూ నిరుపేదల కష్టాలు తీర్చిన ఘనత దేశంలో కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. పేద ప్రజలు చిరకాల స్వప్నంగా భావించే సొంత ఇండ్ల నిర్మాణంలో చేయూతనివ్వడంలో కాంగ్రెస్ పార్టీ దేశంలోనే ముందు వరసలో ఉందన్నారు. పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ సభ్యులు ముంగి శివమారయ్య, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి, ఊట్కూరు మాజీ సర్పంచ్లు నర్సింగ్ కృష్ణయ్య, విజయ్ కుమార్ గౌడ్, నర్సింగ్ శ్రీనివాస్, బొల్లెపల్లి జానయ్య, నర్సింగ్ రవి, బాషీపాక నాగయ్య, జెరిపోతుల నాగయ్య, బాషిపాక సతీశ్, అమరేందర్ లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ ఎస్‌హెచ్‌ఓగా సీఐ వెంకటేశ్వర్లు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ హెచ్ ఓ)గా సీఐ సి.వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రాచకొండ ఎస్బీలో పని చేసిన ఆయన బదిలీ పై మోత్కూర్‌కు వచ్చారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ నాగరాజు ఓ కేసు విషయంలో బదిలీ అయ్యారు.

## జెడ్పిహెచ్ఎస్‌లో కొత్తగా 110 విద్యార్థుల ప్రవేశాలు



మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం సోమవారం నాటికి 110 అడ్మిషన్లు జరిగాయని ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం కలిసి జూన్ 2 నుండి జరిపిన జయశంకర్ బడిబాట కార్యక్రమంలో విద్యార్థులను, తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల విద్యా బోధన పట్ల అవగాహన కల్పించడం జరిగిందని, అందరి కృషి ఫలితంగా ఈ సంవత్సరం అంచనాలకు మించి అడ్మిషన్లు రావడం సంతోషించదగ్గ విషయమని అన్నారు.

## ఎమ్మెల్యే మా చెరువుకు నీరు కావాలి

### – మాజీ సర్పంచ్ చుక్క స్వామి

**భువనగిరి జిల్లా బ్యూరో**



భువనగిరి మండలం నమాత్‌పల్లి గ్రామముల్లోని చెరువుకు భునాదిగాని కాలువ నుండి నీరు రావడం కోసం తుక్కపురం గ్రామం నారగుట్ట పోషిరెడ్డి బావి వద్ద తూమును ఏర్పాటు చేయాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో చుక్క స్వామి మాజీ సర్పంచ్, రావి సురేష్ రెడ్డి మండల నాయకులు, కరుణాకర్ గ్రామ శాఖ అధ్యక్షులు, జంగయ్య మాజీ సర్పంచ్, బొక్క శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వాసగోని సాయి, సురేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

### భువనగిరి మున్సిపాలిటీకి

## 13 కోట్ల 60 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు

### – ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి జిల్లా బ్యూరో**




హెచ్ఎండిఏ నిధులతో భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గంజ్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతు భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు. పట్టణ కేంద్రంలో, మండల పరిధిలోని వివిద గ్రామాల్లో మంజూరైన హెచ్ఎండిఏ నిధులతో పలు పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. గత పది ఎండ్లలో హెచ్ఎండిఏ నిధులు 75 కోట్ల రూపాయలు వస్తే ఒక్క సంవత్సరంలో 56 కోట్ల రూపాయలు తీసుకొచ్చామని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని, పది సంవత్సరాలలో ఏ పేద వాడికి ఒక్క ఇల్లు కూడా ఇయ్యలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతీ నియోజకవర్గంలోని పేద వారికి 3500 ఇండ్లు ఇచ్చిందని అన్నారు.దేశంలో ఎక్కడలేని విధంగా పేదలకు దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు.భువనగిరికి మహర్దశ పట్టిందని నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు.



# మిర్యాలగూడలో చిట్టీల పేరుతో మోసం

**- 2కోట్లతో ఉడాయించిన కేటుగాడు**

**- పోలీసులను ఆశ్రయించిన బాధితులు**



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : చిట్టీల పేరుతో అమాయక జనం నుండి భారీ ఎత్తున వసూలు చేసిన మోసగాడు. వారికి శఠ కోపం పెట్టి పరారైన ఘటన మిర్యాలగూడలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన కటకం సైదిరెడ్డి గత 30 ఏళ్లుగా బియ్యం వ్యాపారం చేస్తూ, చిట్టీల పేరుతో ప్రజలను నమ్మించాడు. 45 మంది బాధితుల నుండి చిట్టీల పేరుతో సుమారు 2 కోట్లు కాజేసి గుట్టు చప్పుడు కాకుండా కుటుంబం తో సహా ఇంటికి తాళం వేసి పరారయ్యాడు. ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు అతని ఇంటి ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం టూ టౌన్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఇంకా ఫిర్యాదు చేయని అనేక మంది బాధితులను కోట్లల్లో కాజేసినట్లు సమాచారం. బాధితుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కటకం సైదిరెడ్డి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. కటకం సైదిరెడ్డి ఇలా మోసం చేస్తాడని మేము అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు వీలైనంత తొందరగా కటకం సైదిరెడ్డిని పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకొని మా డబ్బులు మాకు ఇప్పించాలని పోలీసులను వేడుకున్నారు.

# అధికారులు విద్యాసంస్థలు, హాస్టలను నిరంతరం సందర్శించాలి

(మొదటిపేజీ తరువాయి)

పరిష్కరించాలని, జాప్యం లేకుండా ఫిర్యాదులు పరిష్కరిస్తే లబ్ధిదారులకు మేలు జరుగుతుందన్నారు. కాగా ఈ సోమవారం ప్రజావాణిలో మొత్తం 129 దరఖాస్తులు రాగా, అందులో జిల్లా అధికారులకు 57, రెవెన్యూ శాఖకు సంబంధించి 72 దరఖాస్తులు వచ్చాయి. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, జడ్పీ ఇన్‌చార్జి సీఈఓ శ్రీనివాస రావు, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 54 వ్యవసాయ శాఖ 17, జిల్లా గ్రామీణ అభివృద్ధికి,6,జిల్లా పంచాయతీ శాఖ 5, సర్వే లాండ్స్ 4, జిల్లా పరిషత్ 4, మున్సిపాలిటీ 2,జిల్లా వైద్య ఆరోగ్య 2,ట్రాన్స్కో, జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా అటవీ శాఖ, ఆర్ అండ్ బి , ఎంప్లాయిమెంట్ ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధులు, ఎరువులు, భూ భారతి, ఆయిల్ ఫామ్ సాగు వంటి వాటి పై కలెక్టర్ సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన కల్పించి, పంటలు వేసుకునేలా చూడాలన్నారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులందరూ తమ శాఖలకు సంబంధించిన పనుల పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి**



వలిగొండ, మేజర్‌న్యూస్ : పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అరూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలాలలో ఆయన కొబ్బరికాయ కొట్టిభూమి పూజ చేసిన అనంతరం మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ, మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు, ఉపాధ్యక్షుడు బండారు మహిపాల్ రెడ్డి, గ్రామ శాఖ సెక్రెటరీ కొడతారు కర్ణాకర్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల బాలరాజు, పోలపాక నరసింహ, దామర అంజయ్య, మాజీ సర్పంచి చెన్నయ్య, జినుకల మల్లేష్, ఆకుల మత్స్యగిరి, మరి ముత్యాలు పాల సంఘం డైరెక్టర్ బుర్ర శ్రీశైలం, రెబ్బ సత్తయ్య, రెబస్ నరేష్, జింకల నాగరాజు ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు బడుగుల రాజు, పోలేపాక సునీల్, కొప్పుల మధు, జోల సిద్ధయ్య, బోగారం ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి, వాకిటి అనంతరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

**- ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి**

**- పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన చైర్మన్**

మునుగోడు, మేజర్‌న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం అని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గంగోరిగూడెం కచలాపురం, రావిగూడెం గ్రామాలలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం ఇందిరమ్మ పథకం అన్నారు. అర్హులైన నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇస్తుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో ఇంటి నిర్మాణం పూర్తి చేసి ప్రభుత్వం ద్వారా అందించే ఐదు లక్షల రూపాయలను లబ్ధి పొందాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,ఎంపీడీవో విజయభాస్కర్, కచలాపురం మాజీ రామచంద్ర, రామ్ రెడ్డి, గోపాగొని పాపయ్య, శ్రవణ్, గణేష్, అశోక్, స్వామి, వెంకన్న, శవగొని మహేష్, గోపగోని మహేష్ గోపగోని స్వామి గోపగోని బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు జిల్లా వ్యాప్తంగా రైతు సంబరాలు

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయపరంగా కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసిందని. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మండలంలోని నాయకులు, కార్యకర్తలు రైతు సంబరాలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. సందర్భంగా పాలాభిషేకాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఆర్టిఏ రీజనల్ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి, యువజన కాంగ్రెస్ నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలి

**- కేంద్ర జల వనరుల కమిటీ అధికారి ఆనంద్ బాబు**



మునుగోడు, మేజర్‌న్యూస్ : నీటి సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలనీ కేంద్ర జల వనరుల కమిటీ అధికారి ఆనంద్ బాబు కోరారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మునుగోడు మండలంలో జరిగిన నీటి సంరక్షణ పనులను సోమవారం సందర్శించారు.అనంతరం ఆయన వర్షపు నీటి సంరక్షణ పనులు పారం పాండ్స్, ఇంకుడు గుంతలు మొదలైన పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగినది. ఆయన వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేకల విజయ భాస్కర్, ఎంపీఓ కె.స్వరూపారాణి, ఏపీవో నాగరాజు, ఈసీ మల్లేష్, టిఏలు నవనీత, అలివేలు, నాగమణి, కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లులు ఉన్నారు.

# ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్న తోటి స్నేహితులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామానికి చెందిన కోడి నరేష్ భార్య కోడి నవ్య కొంత కాలంగా అనారోగ్య కారణాలతో ఇటీవల అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008-09 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఒకరొకరు చందా వేసుకొని జమ చేసిన డబ్బులను సోమవారం కోడి నరేష్ కుమారుడు కోడి వరుణ్ తేజ పేరు మీద కిషన్ వికాస పత్ర స్కీమ్ కింద రూ.50,000 పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్సడ్ డిపాజిట్ చేసి డిపాజిట్ పత్రాన్ని అందజేశారు.విషయం తెలుసుకొని నా కుమారిని మీద ఫిక్స్డ్ డిపాజిట్ చేసినందుకు మృతురాలి కుటుంబ సభ్యులు తోటి స్నేహితులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



సూర్య



# ఘనంగా బలిదాన్ దివస్ కార్యక్రమం



చిట్యాల, మేజర్‌న్యూస్ : బలిదాన్ దివస్ సందర్భంగా చిట్యాల పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పట్టణ కేంద్రంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నకరికంటి మొగులయ్య, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, బీజేపీ జిల్లా కార్యదర్శి బోడిగే అశోక్, బిజెపి సీనియర్ నాయకులు చికిలంమెట్ల అశోక్, కన్నబోయిన మహాలింగం, పల్లె వెంకన్న, గంజి గోవర్ధన్, కంచర్ల శంకర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కందటి చంద్రారెడ్డి, చంచుశీను, బూత్ అధ్యక్షుడు దామరోజు నాగరాజు, పాలకూర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

***చండూర్ :*** జనసంఘ్ వ్యవస్థాపకులు, మాజీ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ శ్యామా





ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఉండకూడదని కాశ్మీర్ పూర్తిగా భారత్ చెందాలని, అఖండ భారతావని కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని ఆయన సేవలను స్మరించుకున్నారు. ఆయన స్ఫూర్తితో భారత ప్రధాని నరేంద్ర మోదీ జీ నేతృత్వంలో ఆర్టికల్ 370 రద్దు చేసి కాశ్మీర్‌కి స్వేచ్ఛ నిచ్చారన్నారు. అనంతరం స్థానిక బస్టాండ్, రెవిన్యూ డివిజన్ కార్యాలయం దగ్గర మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, సముద్రాల వెంకన్న, అన్నెపర్తి యాదగిరి, రావిరాల శ్రీను, ఇరిగి ఆంజనేయులు, సామ వెంకట్ రెడ్డి, ఉద్యమ నాయకులు కళ్ళెం సురేందర్ రెడ్డి, మున్సిపల్ పార్టీ ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం, పులకరం నాగరాజు, పల్లెగోని చంద్రమౌళి, బూత్ అధ్యక్షులు చిట్టిప్రోలు వెంకటేశం, కారింగు రాజు, అనిమళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

***తుర్కపల్లి :*** జన సంగ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధన కోసం యువత ఆదర్శంగా నిలవాలి బిజెపి రాష్ట్ర కార్యవర్గం పడాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్ భారత్‌లో అంతర్భాగం అని నినదించిన వ్యక్తి అని, ఏక్ దేశ్ మే దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్ నహీ చలేగా అంటూ సమైక్య భారతం



కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన భరతమాత ముద్దు బిడ్డ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల సైదులు, ఆకుల రమేష్, చాంద్ పాషా, కొక్కొండ లక్ష్మి నారాయణ గౌడ్, భానోత్ శత్రు నాయక్, కందుకూరి చెల్మయ్య, బోరెడ్డి పురుషోత్తం రెడ్డి, భానోత్ శంకర్ నాయక్, మేకల పాండు యాదవ్, ఆకుల భాస్కర్, ఆకుల శ్రీను, కందుకూరి వేణు, కనుగంటి భాను, నాగపురి యాదగిరి పాల్గొన్నారు.

***మోత్కూర్ :*** జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి





(పుణ్యతిథి) సందర్భంగా సోమవారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ రైల్వే బోర్డ్ మెంబర్ కొణతం నాగార్జున రెడ్డి, బిజెపి జిల్లా మాజీ అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం ఉండాలని పోరాడిన మహనీయుడని, 1951 అక్టోబర్ 21న జన సంఘ పార్టీని స్థాపించి బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు పోచం సోమయ్య, పట్టణ నాయకులు సజ్జనం మనోహర్, చేకూరి మల్లేశం, పట్టణ ప్రధాన కార్యదర్శులు జినుకల దశరథ, సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మరాటి విజయలక్ష్మి,పట్టణ కార్యదర్శి తీగల శ్రీధర్ గౌడ్, గొడుగు చంద్రమౌళి, బిరుదు శ్రీను, టంగుటూరి వెంకన్న, మధు, బద్దం మహేందర్ రెడ్డి, శ్రీను, పురుగుల కృష్ణ పాల్గొన్నారు.

***హుజూర్‌నగర్ రూరల్ :*** దేశం కోసం దేశఐక్యత కోసం ప్రాణాలర్పించిన గొప్ప వ్యక్తి



డాక్టర్ శ్యామ్ ముఖర్జీ అని బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్‌గౌడ్ అన్నారు. సోమవారం బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు అయిన డాక్టర్ శ్యామ్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా హరీష్, బిజెపి నాయకులు ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. కార్యక్ర మంలో బిజెపి నాయకులు ధేనుమకొండ రామరాజు,జనిగల శ్రీనివాస్, నాగేంద్ర చారి, గుండా గోపి పాల్గొన్నారు.

***నాగార్జునసాగర్ :*** భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు అయిన డాక్టర్ శ్యామ్



ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా పట్టణంలోని బిజెపి నాయకులు సోమవారం ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు ఎర్రబోయిన రాజు, ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు రమణయ్య, పట్టణ ఉపాధ్యక్షురాలు కె.ఎన్.సుమ,రమణమ్మ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణం మహోత్సవం

**భువనగిరి జిల్లా బ్యూరో**



ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామి వారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు బ్యాగులు పెన్సిల్ పంపిణి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో ని ప్రాథమిక పాఠశాలలో 20 మంది విద్యార్థులకు దాత పిఆర్‌టియు మండల అధ్యక్షులు పసల విజయానంద్ విద్యార్థులకు బ్యాగులు నోటుబుక్కులు పెన్నులు పెన్సిల్లు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈవో సుంకోజ్ భాస్కర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి విద్యార్థులకు పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యను అందిస్తున్నారని గ్రామంలోని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల చేరాలని ఈ సందర్భంగా కోరారు అనంతరం దాత విజయ్ ఆనంద్‌ను అభినందించారు కార్యక్రమంలో వెంకటరమణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్ల నీటి సమస్య పై అఖిలపక్షం ఏర్పాటు చేయాలి

## స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే జరపాలి

## పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

## యుద్ధాలు వద్దు...శాంతిని నెలకొల్పాలి

## రాజకీయ శిక్షణ తరగతుల్లో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : బనకచర్ల నీటి సమస్యపై ప్రభుత్వం అఖిలపక్షం ఏర్పాటు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మండలం లోని యాద్గార్పల్లి ఎస్ఎన్డి ఫంక్షన్ హాల్లో జరుగుతున్న నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులలో ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు. గోదావరి జలాలపై ఏపీ ప్రభుత్వం నిర్మించే బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు నీటి జలాలపై అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాల మధ్య వివాదం తలెత్తిన బనకచర్ల పై ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. స్థానిక సంస్థల ప్రభుత్వాలు లేకపోవడంతో గ్రామాల్లో సమస్యలు తిష్టవేశాయని ఆరోపించారు. ఎన్నికలు జరగకపోవడంతో కేంద్ర నిధులు రావటం లేదన్నారు. వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత వానాకాలం సీజన్ కొనసాగుతున్నందున గాదులకు అవసరమైన ఎరువులు విత్తనాలు కల్తీ లేకుండా ఉండేలా చూడాలని సూచించారు. నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందించాలని కోరారు. పెండింగ్‌లో రైతుభరోసా, రైతు రుణ మాఫీ వెంటనే విడుదల చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పేదలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. రాజకీయ గతీతంగా అర్హులైన పేదలందరికీ పథకాలు అందించాలని సూచించారు. ప్రపంచంలో దేశాల మధ్య యుద్ధాలు జరగడం వలన ప్రజలపై భవిష్యత్తులో భారాలు పడే అవకాశం ఉందన్నారు. యుద్ధాలు ఆపాలని, శాంతిని నెలకొల్పాలని, చర్చల ద్వారా పరిష్కార మార్గం చూపాలని సూచించారు. సరళీకృత ఆర్థిక విధానాల అనే అంశంపై సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి వివరించారు. అనంతరం క్యూబా సహాయార్థం 12,015 రూపాయలను విరాళాలుగా సేకరించి రాష్ట్ర కమిటీకి అందజేయాలని జూలకంటి రంగారెడ్డికి అందజేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, ప్రిన్సిపాల్ వీరేపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ వన్టౌన్ టు టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావాండ్ల పాండు, మండల కార్యదర్శులు రవి నాయక్, వినోద్ నాయక్ శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, అయూబ్, సీనియర్ నాయకురాలు గాదె పద్మ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

## సిపిఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండలంలోని వివిధ గ్రామాలలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని పెన్ పహాడ్ మండల సిపిఎం పార్టీ కార్యదర్శి గుంజా వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం సిపిఎం మహిళా కార్యకర్తలతో కలిసి ధూపహాడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్నకి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత మంజూరులో నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని భూమిలేని నిరుపేదలకు, పూరి గుడిసెలు కలిగినవారికి, సొంత ఇంటి జాగా కలిగిన వారికి, మొదటి విడతలో అవకాశం కల్పించాలని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో ఎటువంటి రాజకీయాలకు తావు ఇవ్వకుండా న్యాయపరంగా నిరుపేదలకు న్యాయం జరిగేలా అధికారులు చొరవ తీసుకోవాలని ఆయన కోరినారు. ఇందిరమ్మ ఇండ్లు భూములు కలిగిన వారికి, భవనములు కలిగిన వారికి, అనర్హులను ఎంపిక చేసినచో మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని ఆయన తెలిపినారు ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి మాతంగి వెంకన్న, నన్నెపంగ వెంకన్న, వెంకటమ్మ, కత్తి ఉపేంద్ర, సింతమల్ల నర్మద, గుంజ సుమీల, మాతంగి జయమ్మ, నర్సమ్మ, మాతంగి కనకమ్మ, బాదే సత్యవతి, బొల్ల మల్ల స్వప్న, కత్తి సోమయ్య, మద్దెల పద్మ, సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న బోరెడ్డి అయోధ్య రెడ్డి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి ఆలయ సంప్రదాయం స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, అధికారులు. వేదమండపంలో, వేదాశీర్వచనం చేసిన వేద పండితులు. అనంతరము ఏఈఓ రమేష్ బాబు శ్రీ స్వామి వారి లడ్డు, ఫోటో అందజేశారు.

# దాతల సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - మండల విద్యాధికారి, నాగవర్ధన్ రెడ్డి

భువనగిరి జిల్లా బ్యూరో



దాతలు సహృదయంతో అందించే సాయాన్ని, విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని భువనగిరి మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి కోరారు. సోమవారం భువనగిరి మండలం యర్రంబెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, హైదరాబాద్ వైశ్య భవన్ వారి సహకారంతో అందించిన నోట్ బుక్స్, బ్యాగులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు - మన బడి, బడిబాట కార్యక్రమంలో దాతలు, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన అన్నారు. హైదరాబాద్ వైశ్య భవన్ ట్రస్ట్ సభ్యులు ఎస్.రామేశ్వరం, బలరాం, కార్యదర్శి రవీంద్రనాథ్ గుప్తా, డిస్ట్రిక్ట్ అకాడమిక్ కో-ఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్ విద్యార్థులకు నోట్ బుక్స్, టై, బెల్ట్, బ్యాగులను, ప్లేట్, గ్లాసులు విద్యార్థులకు అందజేశారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో వంటగది నిర్మాణం కోసం దాత రిటైర్డ్ ప్రొఫెసర్ సోలిపురం మధుసూదన్ రెడ్డి, పాఠశాలకు సౌండ్ సిస్టం ను గ్రామానికి చెందిన గొర్ల వైకుంఠంలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హేమలత, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కలకొండ సరిత, ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులు రాజు, వరలక్ష్మి,రజిత, అంగన్వాడీ టీచర్ శైలజ, ఆశావర్కర్ జ్యోతి, గ్రామ మాజీ సర్పంచ్ యశోద, గ్రామస్తులు, గొర్ల వైకుంఠం, మోహన్ రెడ్డి, నాళ్ళ చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి సాయి సన్నిధిలో ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన

చింతపల్లి, మేజర్‌న్యూస్ : సోమవారం ప్రకృతి వ్యవసాయం గురించిన అవగాహన సదస్సు, సాయికృష్ణ గోకులం చింతపల్లి నందు జరిగింది. ఈ కార్యక్రమంనకు శ్రీ విజయరామ్ ప్రకృతి వ్యవసాయ విధానం మరియు ఉపయోగలను వివరించారు. ఈ కార్యక్రమంలో యుగ తులసి ఫౌండేషన్ చైర్మన్ ఎన్.శివకుమార్, జయ చంద్రమోహన్, మాజీ ఎమ్మెల్యే యాదగిరి రావు, చింతపల్లి సాయిబాబా గుడి చైర్మన్ మంచికంటి ధనుంజయ, ఊరే కృష్ణయ్య, ఎం.ఏవో. శ్రవణ కుమారి, ఏఈఓలు, వివిధ గ్రామాల రైతులు తదితరులు ఉన్నారు.

# మిషన్ వాత్సల్య పథకం పై అవగాహన

## ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలత



హాలియా, మేజర్‌న్యూస్ : సోమవారం గురుకుల బాలిక పాఠశాల నిడమానూరు నందు బాలల యొక్క చట్టాల పై, సమస్యలపై బాల్యవివాహాల పై ఫోక్సో చట్టం, పర్సనల్ హైజినిక్, న్యూట్రిషన్, బాలల హక్కులు, హెల్ప్ లైన్ నెంబర్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా బాలల పరిరక్షణ విభాగం నుండి యన్.మహేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ శ్రీలత, మహిళా శిశు సంక్షేమ శాఖ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి ఉషారాణి మేరీ స్టెల్లా. భవాని, హెల్త్ డిపార్ట్మెంట్ అంగన్వాడీ టీచర్ ఫరీద, ఆశ్రిత, రాయుడు, గురుకుల పాఠశాల స్టాఫ్, బాలికలు పాల్గొనడం జరిగింది.

# ఉప ముఖ్యమంత్రి పిఆర్ఓ రామకృష్ణకు ఆర్టిఐ కమిషనర్ అయోధ్య రెడ్డి పరామర్శ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి యాదగిరిగుట్టలోని తన నివాసంలో విశ్రాంతి పొందుతున్న ఉప ముఖ్యమంత్రి పిఆర్వో దుడుక రామకృష్ణను సోమవారం ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పరామర్శించారు. రోడ్డు ప్రమాద సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఐజేయూ జాతీయ కమిటీ సభ్యులు కందుల శ్రీనివాసరావు, జర్నలిస్టులు పి. నాగరాజు రెడ్డి, నీల కిరణ్, నరేష్, ఇంద్రసేనారెడ్డి కాంగ్రెస్ నాయకులు రాసాల నరసింహ యాదవ్, బాలకిషన్ తదితరులు ఉన్నారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత






మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం నందిపాడు గ్రామ శివారులోని కేశవ దాబా హెూటల్ సమీపంలో సోమవారం మధ్యాహ్న సమయంలో ఒక ఆటోలో పిడిఎస్ బియ్యం తరలిస్తున్నారని సమాచారం మేరకు సిబ్బందితో పాటు వెళ్లి తనిఖీ నిర్వహించగా ఏపీ24 ఎక్స్ 6052 అను గల ఆటోలో మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన షేక్ మౌలానా అతని భార్య షేక్ షాహినా లు ఉప్పు, ముగ్గు అమ్ముతూ అదే సమయంలో తెల్ల రేషన్ కార్డు దారుల వద్ద తక్కువ ధరకు పిడిఎస్ బియ్యంను సుమారు 5 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసి వాటిని ఆటోలో ఎక్కువ ధరకు అమ్మడం కోసం త్రిపురారం వైపు తీసుకొని వెళ్తుండగా అట్టి పిడిఎస్ బియ్యంను ఆటోను స్వాధీనపరుచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

# మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు

## ఆంటీ నార్కోటిక్స్ డిఎస్పి పి.బిక్షపతి రావు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని డీఎస్పీ పి.బిక్షపతి రావు సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా సోమవారం మాల్ వీటి నగర్ జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాలలో చింతపల్లి ఎస్ఐ ఆధ్వర్యంలో గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డి.ఎస్.పి. పి.బిక్షపతిరావు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. మీ కాలనీ, మీ చుట్టూ ప్రక్కల ప్రాంతంలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే పోలీస్ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం అందించిన వివరణ గోప్యంగా ఉంచబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, హెడ్మాస్టర్ కృష్ణవేణి, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. కురుమేడు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఈఓ అంజయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోదీ ప్రభుత్వం

## – ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్ న్యూస్ః ఎన్నో పోరాటాల ద్వారా కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఐఎన్‌టియూసి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మికవర్గానికి నష్టం కలిగిస్తున్న నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను రాష్ట్రంలోని కార్మికులు ఉద్యోగులు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఐఎన్‌టియూసి జాతీయ అధ్యక్షులు డా.సంజీవరెడ్డి అధ్యక్షతన కే ంద్రంలోని అన్ని కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెలో పాల్గొనన్నాయని తెలిపారు. సార్వత్రిక సమ్మెలో రాష్ట్రంలోని అన్ని కార్మిక సంఘాల నాయకులు,కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ, ఐఎన్‌టియూసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య గౌడ్, మండల అధ్యక్షులు మేళ్లచెర్వు ముక్కంటి, ఐఎన్‌టియూసి పట్టణ అధ్యక్షులు పాశం రామ రాజు, ఐఎన్‌టియూసి జిల్లా సహాయ కార్యదర్శి చింతకాయల రాము, ఐఎన్‌టి యూసి అనుబంధ సంఘ నాయకులు సలిగవంటి జానయ్య,కత్తుల రవీందర్, మద్దం నాగేందర్ , చప్పిడి సావిత్రి, పాలకూరి లాలుగౌడ్, గడ్డం వెంకటమ్మ, శ్రీను, ఏదుల నరసింహారావు, షేక్ ముస్తఫా పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాల అందచేత

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః స్వర్గీయ వంగవేటి హనుమంతరావుచంద్రకళ జ్ఞాపకార్థం ఆవోపా హుజూర్‌నగర్ అధ్యక్షుడు వంగవేటి సతీష్ సహకారంతో మండలంలోని రంగాపురం ప్రాథమిక పాఠశాలలో రూ.6500 విలువల గల నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్, స్టేషనరీని సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం సువర్ణ మాట్లాడుతూ దాతల సహకారం ఎనలేదని, పేద విద్యార్థులకు విద్యాదానం వలన పేద విద్యార్థులకు బంగారు బాటలు వేసిన వారవుతారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చారుగుండ్ల రాజశేఖర్, సిఆర్పీ వెంకటేశ్వర్లు, రామిశెట్టి లక్ష్మయ్య, కళ్యాణి పాల్గొన్నారు.

## బాధితులను, ఫిర్యాదుదారులను గౌరవిస్తూ

# గర్వంగా పని చేయాలి

## జిల్లా ఎస్పీ

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులకు, ఫిర్యాదుదారులకు గౌరవిస్తూ గర్వంగా పని చేయాలని జిల్లా ఎస్పీ కె నరసింహ సూచించారు. సోమవారం పోలీసు కార్యాలయంలో పోలీసు పని విభాగాల నిర్వహణలో భాగంగా పోలీసు స్టేషన్ రిసెప్షన్ సెంటర్, ఫిర్యాదుల నిర్వహణ సిబ్బందికి, పోలీసు స్టేషన్ నిర్వహణ సెక్షన్ ఇంచార్జి సిబ్బందికి విధుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విధుల నిర్వహణపై సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. పోలీసు యూనిఫాంకు ప్రత్యేక ఉందన్నారు. పోలీసు యూనిఫాం ధరించిన వారిని ప్రజలు గమనిస్తారన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా పనిచేస్తూ ఆధునిక పోలీసింగ్ నిర్వహిస్తూనే సమాజంలో పోలీసు శాఖపై నమ్మకం పెరుగుతుంది, ఆ దిశగా సిబ్బంది టీం వర్క్ చేయాలని తెలిపారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి ఇబ్బంది కలగకుండా విధి ధర్మంతో వారికి కావల్సిన సహాయాన్ని అందించి వారితో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. ప్రతి ఫిర్యాదును పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ నందు నమోదు చేసి రశీదు ఇవ్వాలని ఆదేశించారు. పోలీసు విధులు, ప్రవర్తన, పోలీసు సేవలపై ప్రజల నుండి ఫీడ్‌బ్యాక్ వస్తుందన్నారు. ఫిర్యాదులపై వేగంగా పని చేయాలి, ప్రాథమిక దర్యాప్తు త్వరగా చేసి బాధితులకు బరోసా కల్పించాలన్నారు. సెక్షన్ ఇంచార్జి బాధ్యతగా వ్యవహరిస్తూ స్టేషన్‌ను సమర్థవంతంగా నిర్వర్తించాలి, ఎలాంటి విభేదం చూపకుండా సిబ్బందికి విధులు కేటాయించాలి, పోలీసు సిబ్బందికి, స్టేషన్ అధికారికి సమన్వయం చేయాలన్నారు. రిసెప్షన్ నందు మహిళా పోలీసు సిబ్బందిని నియమించి బలోపేతం చేశాం, ప్రజలు పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ హరిబాబు, ఐటి కోర్ ఆర్‌ఎస్సై రాజశేఖర్, రిసెప్షన్ పని విభాగం కోఆర్డినేటర్ ఎస్సై మహేశ్వర్, టెక్నికల్ టీం సిబ్బంది, డిసిఆర్‌బి సిబ్బంది, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదుల సహకారం అవసరం

## – అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా నరీన

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదుల సహకారం అవసరమని అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా నరీన అన్నారు.సోమవారం స్థానిక న్యాయస్థానాల ప్రాంగణంలో ఆమె అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించారు. బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన స్వాగత సమావేశంలో ఆమె మాట్లాడారు.తనకు న్యాయమూర్తిగా హుజూర్‌నగర్ రెండవ స్థానమని, ఇక్కడి బార్ అసోసియేషన్ గురించి తన పూర్వ న్యాయమూర్తుల నుండి తెలుసుకున్నానని, బార్ అసోసియేషన్ గురించి మంచి చెప్పారన్నారు. తన పూర్వ న్యాయమూర్తులకు ఇచ్చిన సహకారాన్ని తనకు అందిస్తారనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. తన నుండి గానీ తన సిబ్బంది నుంచి ఏదైనా ఇబ్బంది కలిగితే తన దృష్టికి తీసుకరావాలన్నారు.పెండింగ్ కేసుల పరిష్కారంలో తనవంతు ప్రయత్నం చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీప్రసాద్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా తనకు పూర్తిగా సహకరిస్తున్నందుకు న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు.ఇదే సహకారాన్ని తన తోటి న్యాయ మూర్తికి కూడా అందించాలని కోరారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారంలో, విధుల నిర్వహణలో న్యాయమూర్తులకు తమ న్యాయవాదులు పూర్తిగా సహకరిస్తారని న్యాయ మూర్తులకు హామీ ఇచ్చారు. న్యాయవాదుల నుండి ఏదైనా సమస్యలు ఏర్పడితే తన దృష్టికి తీసుకరావాలని ఆయన న్యాయమూర్తులను కోరారు. ఈ సందర్భంగా ఇరువురు న్యాయమూర్తులను బార్ అసోసియేషన్ ప్రతినిధులు శాలువా,బోకే ,పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చనగాని యాదగిరి, జక్కుల నాగేశ్వరరావు, రేణుకాదేవి,తెప్పని శ్రీలక్ష్మి, మంత్రిప్రగడ దీపిక,జుట్టుకొండ సంధ్య, జూనియర్,సీనియర్ న్యాయవాదులు, ఏజిపిలు, అడిషనల్ పిపిలు పాల్గొన్నారు.

# విద్యుత్ నిలిపివేత

కనగల్,మేజర్‌న్యూస్ః మండలంలోని పొనుగోడు,జీ,యడవల్లి గ్రామాల్లో బస్‌మెయింటనెన్స్‌ల్లో బాగంగా 3ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు 3ఫెస్ కరెంటు నిలిపి వేయడం జరుగుతుందని మండల విద్యుత్ అధికారి ఆర్‌ఎన్‌జే కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ రెండు గ్రామాల రైతులు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలన్నారు.

# నిత్యం ప్రజలసేవలో రాయల్ యూత్ చౌటుప్పల్





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రత్నగనర్‌కి చెందిన ఎస్ డి షబ్బీర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని చౌటుప్పల్ బంగారిగడ్డలోని రాయల్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు వారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10,000 ఆర్ధిక సహాయం సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా రాయల్ యూత్ అధ్యక్షులు మహ్మద్ యునుస్ మాట్లాడుతూ పేద మైనార్టీ వర్గానికి చెందిన ఎస్‌డి షబ్బీర్ ఆటో నడుపుతూ జీవనం కోనసాగిస్తూనట్లు తెలిపారు. అనారోగ్య సమస్యతో బాధపడుతున్న కారణంగా అతని అండనిలిచినందుకు రాయల్ యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో పేదవాళ్ళకి ఇలాంటి ఇబ్బంది ఉన్న మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ సమీరుద్దీన్, మహ్మద్ ఇమ్రాన్, సయ్యద్ అమీరుద్దీన్, మహ్మద్ ఇస్మాయిల్, మహ్మద్ హాషమ్ ఖురేషి, మహ్మద్ ఫర్దిన్, మహ్మద్ జానీ, మహ్మద్ అక్బర్, మహ్మద్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవానికి

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఆహ్వానం

## తప్పకుండా వస్తానని హామీ ఇచ్చిన మంత్రి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవం జూలై 4, 5, 6 తేదీలలో యాదగిరిగుట్టలో జరుపుటకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని సోమవారం నాడు సంఘం తరఫున హైదరాబాద్ లో తన కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి వస్తానని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. వనమూలిక వైద్యమును మరింత విస్తరించి ప్రజలకు మంచి వైద్యం అందించడంతోపాటు జీవన విధానంను నేర్పించాలని భవిష్యత్తులో ప్రమాదకర అనారోగ్యాలు రాకుండా అరికట్టే బాధ్యత వనమూలికా వైద్యలకు ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పండిట్ శ్రీనివాస్ గురుజీ, యాత్రి మహర్షి, దుర్గారాణి పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో ప్రతి నిరుపేదకు న్యాయం

## యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రజా ప్రభుత్వంలో ప్రతి నిరుపేదకు న్యాయం జరుగుతుందని యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని వెలగలగూడెం గ్రామంలో నిరుపేదలకు మంజూరు అయిన ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్లకు కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేసి లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "తెలంగాణని పది సంవత్సరాలు పాలించిన కేసీఆర్ ఏ ఒక్క పేదవాడికైనా ఇల్లు ఇవ్వలేకపోయాడని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తూ ఇంకా రెండు సంవత్సరాలు పూర్తి కాకముందే ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేసింది అన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి లబ్ధిదారునికి రూ.5 లక్షల రూపాయల సహాయం విడతల వారీగా ప్రభుత్వం అందిస్తున్నారు. ఇది నిజమైన ప్రజాపాలనకి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను గ్రామ కార్యకర్తలకు ఉన్నదని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలగలగూడెం గ్రామ నాయకులు తీర్వారి ఆంజనేయులు, తీర్వారి నర్సింహ, నాగరాజు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐ బ్యాంకు ఉద్యోగుల ఆధ్వర్యంలో రక్తదానం




కోదాడ, మేజర్‌న్యూస్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవిర్భవించి జులై 1తో 70 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా కోదాడలోని అన్ని ఎస్‌బిఐ శాఖల ఉద్యోగులు సోమవారం రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రీజనల్ మేనేజర్ అనిల్ కుమార్ హాజరై శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేసిన ఉద్యోగులను అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ బ్యాంకు 71వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని శాఖలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోదాడ లోనే ఈరోజు తమ బ్యాంకు ఉద్యోగులు 90 మంది ముందుకు వచ్చి రక్తదానం చేయడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. రక్తదానంతో ఆపదలో ఉన్న మరొకరి ప్రాణాలు కాపాడుతామని ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ సెక్రటరీ ఐయితగాని మహేష్, అసోసియేషన్ రీజనల్ సెక్రటరీ చింతపల్లి భాస్కర్, బ్రాంచ్ మేనేజర్లు జంగాల వీరస్వామి, సందీప్ కుమార్, దవనం నరేష్, వంశీకృష్ణ,మేకల సాయికృష్ణ, పెర్ని సూర్యతేజ,నాగిరెడ్డి, వెంకటరత్నం, చిట్టిబాబు, పవన్ శర్మ, సాయి,సౌజన్య, శైలజ, అపర్ణ,భవాని, జావేద్ పాషా, షరీఫ్, రాము, నందన్ రెడ్డి, ఉమా మహేష్ పాల్గొన్నారు.

# ఉన్నం హనుమంతరావు సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే



కోదాడ, మేజర్‌న్యూస్ : రాజకీయాల్లో నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడు ఉన్నం హనుమంతరావు అని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, మాజీ ఎమ్మెల్సీ తొండపు దశరథ జనార్ధన్‌లు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని గుడు గుండ్ల అప్పయ్య ఫంక్షన్ హాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉన్నం హనుమంతరావు సంతాప సభ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ఒకే పార్టీని నమ్ముకొని ప్రజలకు సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, మాజీ సర్పంచులు పార సీతయ్య, ఎర్నేని బాబు,తొండపు సతీష్, నంబూరి సూర్యం, మల్లెల రాణి, డాక్టర్ సుబ్బారావు, రామారావు, ఓరుగంటి ప్రభాకర్, ముత్తినేని సైదేశ్వరరావు, కుటుంబ సభ్యులు కనకమ్మ, ఉన్నం శ్రీనివాసరావు, లత, శ్రీ లక్ష్మీ, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని గోపిరెడ్డినగర్‌లో ఆ కాలనీవాసులు ఏర్పాటుచేసిన స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గ్రానీ సోమవారం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ ముఖ్యమంత్రిగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, ప్రజలకు చిరస్థాయిగా గుర్తుండే సంక్షేమ పథకాలు అందించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కందుల కోటేశ్వరరావు, సుందరి వెంకటేశ్వర్లు, డేగ శ్రీధర్, కోటిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సారీ ఫంక్షన్‌లో పాల్గొన్న కుమార్ రాధా దంపతులు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణంలోని దాస గంగాధర్ మేఘన కూతురు కుమారుడు, యశస్విని విష్ణువర్ధన్ నూతన పట్టు వస్త్ర కార్యక్రమంలో మాల్ పట్టణానికి చెందిన కొమిశెట్టి రాధా కుమార్ దంపతులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అల్లంపెల్లి ప్రభాకర్ పద్మ, కే.ప్రవీణ్ హారిక దంపతులు, పోల అశోక్ లక్ష్మీ దంపతులు, పంగనూరు. శ్రీనివాస్, నీల భారతమ్మ, హరి, కలమ్మ, శ్యామ్ మామ, సాయి, నాగ, బాచు, లల్లి, మిర్యాలగూడకు చెందిన సంతోష్ దంపతులు, మాల్ మార్కెటింగ్ చెందిన కొక్కుల గిరిజ తదితరులు ఉన్నారు.

సూర్య



# తెలంగాణకు నష్టం జరిగే పని చంద్రబాబు చేయరు

**- రెండు తెలుగు రాష్ట్రాలు చంద్రబాబుకు రెండు కళ్ళు**

**- టిడిపి పై ప్రజల్లో నేటికీ చెరగని విశ్వాసనీయత**

**- తెదేపా పొలిటి బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు**

**- నియోజకవర్గం నుండి పలు పార్టీలకు చెందిన 200 మంది కార్యకర్తలు టిడిపిలో చేరిక**




మాట్లాడుతున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహ



తెలుగుదేశంలో చేరిన పలు పార్టీలో చెందిన కార్యకర్తలు

కోదాడ, మేజర్‌న్యూస్ : రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎక్కడున్నా బాగుండాలనే చంద్రబాబు కోరుకుంటారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా నియోజకవర్గ కోఆర్డినేటర్ ఓరుగంటి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ మిత్రుడు జగన్మోహన్ రెడ్డి ప్రగతిభవన్ లో రాయలసీమను రతనాల సీమగా చేసేందుకు గోదావరి నీళ్ల అవసరమని అన్నాడని, నేడు అల్లుడు హరీష్ రావు బనకచర్ల ప్రాజెక్టు పట్ల అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. రెండు తెలుగు రాష్ట్రాలు చంద్రబాబు నాయుడుకి రెండు కళ్ళలాంటివని, తెలంగాణకు అన్యాయం చేసే పని చంద్రబాబు నాయుడు చేయబోరని అన్నారు. 2014 రాష్ట్ర విభజన అనంతరం జరిగిన ఎన్నికల్లో కూడా 15 మంది టిడిపి ఎమ్మెల్యేలను గెలిపించి ప్రజలు ఆదరించారని, ఆంధ్ర, తెలంగాణ ప్రాంతీయ విభేదాల వల్ల ఆంధ్ర పార్టీ అని ముద్ర వేయడం వల్ల పార్టీకి నష్టం జరిగిందన్నారు. ప్రాంతీయ విభేదాలు బలహీనపరిచి, ప్రజల్లో నేటికీ పార్టీ పట్ల విశ్వాసం ఉందన్నారు. అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 200 మంది కార్యకర్తలకు పార్టీ కండువలు కాపీ తెదేపాలోకి ఆహ్వానించారు. కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అన్నారు. కోదాడ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఓరుగంటి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి ముత్తినేని సైదేశ్వర రావు, కోదాడ నియోజకవర్గ పరిశీలకులు నాతాల రామిరెడ్డి, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ కృష్ణమాచారి, గుండ్లపల్లి ఆనంద్, మండవ వెంకటేశ్వర్లు, కోదాడ పట్టణ అధ్యక్షులు జనపనేని కృష్ణ, భయ్యా నారాయణ, వేమూరు సురేష్, వేమూరి సత్యనారాయణ, కోడె వాసు,కీసర నాగయ్య, కొమ్మగాని వెంకటేశ్వర్లు, కొల్లు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆసియా చెస్ ఛాంపియన్ అభినవ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**



కోదాడ, మేజర్‌న్యూస్ : చెస్ ఆసియన్ ఛాంపియన్‌గా ఎదిగి కోదాడ పట్టణ పేరును ఖండాంతరాలకు వ్యాపింపజేసిన మేకల అభినవ్ చిరస్మరణీయుడని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవార అభినవ్ 35వ జయంతి సందర్భంగా అభినవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ చెస్ క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో అభినవ్ మృతి చెందడం భారతదేశ క్రీడా రంగానికి తీరని లోటు అన్నారు. అభినవ్ పేరిట స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని పది ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మేకల అరుణ, వెంకటేశ్వర్లు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి. రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, సుధీర్, మాజీ సర్పంచ్ పారా. సీతయ్య, ఎంఈఓ సలీం షరీఫ్, పైడిమర్రి సత్తిబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్,ఈదుల కృష్ణయ్య, బొలిశెట్టి. కృష్ణయ్య, షేక్ నయీమ్, కమదన చంద్రరావు, పంది తిరపయ్య, నామ నరసింహారావు, హెచ్ఆర్ రాజేష్, సుందరి వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు,నాగమల్లేశ్వరి, రహీం, గంధం పాండు, బాజన్, ముస్తఫా, కర్ల సుందర్ బాబు పాల్గొన్నారు.

# స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్ర భాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న బోరెడ్డి అయోధ్య రెడ్డి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి ఆలయ సంప్రదాయం స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, అధికారులు. వేదమండపంలో, వేదాశీర్వచనం చేసిన వేద పండితులు. అనంతరము ఏఈఓ రమేష్ బాబు శ్రీ స్వామి వారి లడ్డు, ఫోటో అందజేశారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్‌లో జరిగిన గర్ల్ చైల్డ్ అపార్ట్మెంట్ ప్రోగ్రాంలో బాలలకు ఉన్న హక్కులను, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, బాల్య వివాహాలు అరికట్టాలని ఎంఈఓ నాగేశ్వరరావు సూచించారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి, తమ తమ లక్ష్యాలను ప్రతి ఒక్కరూ చేరుకొని, ప్రతి ఒక్కరు సమాజంలో ఉన్నత స్థాయిలో ఎదగాలని, సమాజ పౌరులుగా ముందు ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు జరగటానికి గల కారణాలు బాల్యవివాహాల వలన జరిగే అనర్థాల గురించి వరలక్ష్మి వివరించారు. ఆపద సమయంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి లక్ష్మణ్ తెలుపగా, గుడ్ టచ్-బాడ్ టచ్ గురించి ఉమెన్ హెల్ప్‌లైన్ శ్రీదేవి వివరించారు. పర్సనల్ హై జీన్ గురించి అనూష ఏఎన్ఎం, విద్యార్థి లక్ష్యాలను చేరే మార్గాలను అనురాధ అవగాహన కల్పించటం జరిగింది. ఈరోజు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో జరిగిన గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాంకు ఎంఈఓ నాగేశ్వరరావు ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ టీచర్లు అనురాధ, పద్మప్రియ, హెల్త్ డిపార్ట్మెంట్ అనూష సిస్టర్, చైల్డ్ హెల్ప్ లైన్ నుండి లక్ష్మన్, ఉమెన్ హెల్ప్ లైన్ శ్రీదేవి, పాఠశాల సిబ్బంది ఆరో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

